RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు


www.tholiaksharam.com


ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 269 పేజీలు - 08 శుక్రవారం 22 ఆగస్టు 2025

## యూరియా కోసం రైతుల అష్టకష్టాలు

### సొమ్మసిల్లి పడిపోయిన రైతు.. తలకు గాయాలు

**తొలి అక్షరం/మహబూబాబాద్, ఆగస్టు21:** రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. తెల్లవారుజామునే సహకార కేంద్రాలకు వద్దకు చేరుకుని పడిగాపులు కాస్తున్నారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లు సాగును పండుగలా చేసిన రైతులు కాంగ్రెస్ ఏలుబడిలో ఒక్క యూరియా బస్తా కోసం రక్తం చిందించాల్సిన దుస్థితి నేడు రాష్ట్రంలో నెలకొంది. సాగు నీళ్లు ఇవ్వరు, కరెంట్ సరఫరా చేయరు, కనీసం ఎరువులు, పురుగు మందులు కూడా అందించడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైం దని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా బస్తాల కోసం రైతులు యుద్ధం చేయాల్సిన దారుణ పరిస్థితులు నేడు రాష్ట్రంలో నెలకొన్నాయి. తాజాగా మహబూబాబాద జిల్లా మరిపెడ మండలం మల్లమ్మ కుంట తండాకు చెందిన అజ్మీరా లక్క, విజయ అనే దంపతులకు 20 రోజులైనా యూరియా దొరకడం లేదని ఇవాళ ఇస్తున్నారని తెలిసి భార్య భర్తలు వచ్చి క్యూలైన్‌లో నిలబడ్డారు. అయితే లక్కకు గతంలో పక్షపాతం వచ్చి ఇబ్బంది పడుతున్నాడు. అదే బాధలో యూరియా కోసం గురువారం రాగా లైన్‌లో నిలబడి ఒక్కసారిగా సొమ్మసిల్లి మెట్ల పైనుంచి కింద పడడంతో తల పగిలి తీవ్ర గాయమైంది. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది లక్కను ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల కష్టాలను చూసి సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.





### కాళేశ్వరంపై

# వాడీవేడిగా వాదనలు

### విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్

### ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?

### చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు21:** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. మిగతా2లో...

## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి

# నామినేషన్

### - నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 21:** విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. మిగతా2లో...

## నేడు బీహార్, బెంగాల్లో

# మోడీ పర్యటన

### - రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగష్టు 21:** భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించ నున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ మిగతా2లో...

## భారత్‌లో పెట్టుబడులు

# పెట్టండి

### - విదేశాంగ మంత్రి జైశంకర్






## మూసీ సుందరీకరణ

# పేరుతో దోపిడీ

### మరోమారు రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు21:** మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు మండిపడ్డారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు- చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి మిగతా2లో...

## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని

# మాట్లాడుతున్నావ్

### తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చి పోయావా

### యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదాద..?

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు21:** తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా.. అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, మిగతా2లో...



# పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు..

### - అన్ని రకాల మనీ గేమ్స్‌పై నిషేధం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగష్టు 21:** ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 .. పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. మిగతా2లో...

## మేడారంలో 40 కోట్లతో

# స్మృతి వనం

### - మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి




## జర్నలిస్టుల భూములపై

# సుప్రీం తుది తీర్పు

### - గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగష్టు 21:** తెలంగాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీం కోర్టులో మరోసారి చుక్కెదురైంది. జిహెచ్ఎంసి పరిధిలో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం మిగతా2లో...

# నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ -ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా - సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ- ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు- బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి: విదేశాంగ మంత్రి జైశంకర్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగష్టు 21:** భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

# పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు.విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

# మూసీ సుందరీకరణ పేరుతో దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

తెరలేపిందని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు గత ప్రభుత్వం తీసుకొచ్చిందన్న ఆయన.. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ.1,100 కోట్లతో ఆమోదం తెలిపినట్టు- గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు- తెలిపారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు- ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. మూసీ అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ.1.50లక్షల కోట్లకు పెంచి దోపిడీకి పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. ప్రజాధనం దోపిడీని కచ్చితంగా అడ్డుకుంటామన్నారు.

# కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

(మొదటి పేజీ తరువాయి)

నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు-ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ- కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా మీది కాదు.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

# రాష్ట్రాల ఆదాయం తగ్గకుండా చూడాలి: భట్టి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగష్టు 21:** రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ వాటా ప్రకారం జరగడం లేదని అన్నారు. ఢిల్లీలో జిఎస్టి సమావేశంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆదాయాలు పడిపోకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతినే ప్రమాదం జరుగుతుందని తెలియజేశారు. దేశ ఆదాయ వృద్ధిలో రాష్ట్రాలల కృషి గణనీయమని, జిఎస్టి రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగినదే అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జాతీయ ఆదాయం తగిన వాటా రావడం లేదని విమర్శించారు. పరిహార సెస్సు కొనసాగించి.. ఆదాయాన్ని పంచాలన్న భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ- ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడం తో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు- ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు- తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# మేడారంలో 40 కోట్లతో స్మృతి వనం

## • మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగష్టు 21:** మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియ చేశారు. గురు వారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతర కు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- మంత్రి ధనసరి అనసూయ వెల్లడించా రు. 13 వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు-ందని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ను విస్తరించి డివైడర్లు ఏర్పాటు- చేస్తున్నట్టు- చెప్పారు. దీనితో పాటు- అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు- తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు- కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు- కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ- సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పను లను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచాయితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు- తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు- వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.

# జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తోసిపుచ్చింది. ఎంపిలు, ఎంఎల్ఎలు, జర్నలిస్టు తదితర సొసైటీల తరఫున ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రా సహా మొత్తం 8 మంది వాదించారు. 2008లో కేటాయింపులు జరిపి నిర్మాణాలు కూడా చేపట్టారని ఇప్పుడు వేరే చోటు-కు వెళ్లలేరంటూ వాదిం చారు. కరుణ, దయతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగ స్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనాన్ని కోరారు. రూ.8 నుంచి 30 వేల జీతాలుండే



జర్నలిస్టుల్ని రూ.2.5 లక్షలు (జీతాలు, అలవెన్సులు) పొందే ఎంపిలు, ఎంఎల్ఎలు, ఐఎఎస్‌లతో సమానంగా చూస్తున్నారని వాదించారు. జర్నలిస్టులది ప్రత్యేక తరగతి అని, ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పనిచేస్తారని కోర్టుకు విన్నవించారు. అయినా ధర్మాసనం పట్టించుకోలేదు.

# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు.సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

# ఇండియా కూటమి తీరు దారుణం

## • మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగష్టు 21:** లోక్ సభలో ఇండియా కూటమి వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ సవరణను దేశమంతా స్వాగతిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే కాంగ్రెస్ ఎందుకు బాధపడుతోందని ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర పార్టీల కోసం ఈ బిల్లు తీసుకురాలేదని, అన్ని పార్టీలకు వర్తించేలా బిల్లు తీసుకొచ్చామని కిషన్ రెడ్డి అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మద్దతు ఎవరడిగారని నిలదీశారు. చైనా, ఉక్రెయిన్ నుంచి రావాల్సిన యూరియా కొంత ఆలస్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అడిగినా అడగపోయినా యూరియా ఇస్తామని తెలియజేశారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



# పీహెచ్డీ పట్టా పొందిన వెంకంపాడు గ్రామవాసి




**తొలి అక్షరం/డోర్నకల్ ఆగస్టు 21:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం వెంకంపాడు గ్రామపంచాయతీ చెందిన తప్పెట్ల మైసయ్య, ఇద్దమ్మ (లేటు)లకు పదిమంది సంతానం 10వ సంతానమైన చిన్న కుమారుడు తప్పెట్ల నరేందర్ చిన్నప్పటినుండి చదువుపై మక్కువతో తల్లిదండ్రులు అన్నల సహకారంతో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు వెంకంపాడు ప్రాథమిక పాఠశాలలో ఆరవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు సీతారాంపురం బంగ్లా ఉన్నత పాఠశాల 8 నుండి 10వ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ నరసింహులపేటలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ సూర్యాపేటలో డిగ్రీ పాల్వంచలో పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సెంటర్ వనపర్తి లో పీజీ ఉస్మానియా యూనివర్సిటీ లో పిహెచ్డి పూర్తి చేశారు. విద్యా వ్యాసం మొత్తం ప్రభుత్వ హాస్టల్లోనే గడిచిపోయింది అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పరిశోధన సమయంలో పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. **బర్రెల కాపరి ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి పట్టా** నరేందర్ కుటుంబం వ్యవసాయ కుటుంబం తల్లితండ్రుల కష్టాలను చూసి తను కూడా వాళ్లకు చేదోడు వాదోడుగా నిలిచేవాడు బాల్య దశలోనే తల్లిదండ్రులను కోల్పోవడం. వలన విద్యాభ్యాసం సమయంలో తప్పెట్ల నరేందర్ అనేక కష్టాలను ఎదుర్కొన్నప్పుడు తన విద్యా ఖర్చులకోసం అతను హైదరాబాద్ లో హోటల్లో పనిచేసి తన చదువుల కోసం కొంత పైకాన్ని సమకూర్చుకునేవాడు. అలా తన విద్యా కోసం తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని మంగళవారం 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ ఓయూ విసి చేతుల మీదుగా వృక్షశాస్త్రం విభాగంలో పీహెచ్డీ పట్టాను పొందాడు. పిహెచ్డి పట్ట పొందిన సందర్భంగా పుట్టిన ఊరు వెంకంపాడులో బహుజన నాయకులు ,దళిత నాయకులు ,గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున సంబరాలను జరుపుకోవడం జరిగింది.

## 11వ అంతర్జాతీయ ది ఏషియన్ అసోసియేషన్ ఫర్ లాంగ్వేజ్ సదస్సులో వంగర లక్ష్మణ్



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 21:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెక్కొండ నందు ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న వంగర లక్ష్మణ్ ఈనెల 23వ, తేదీ నుండి 25వ, తేదీ వరకు మలేషియాదేశంలో పెనాంగ్ నగరంలో పెయిన్ విశ్వవిద్యాలయంలో జరిగే 11వ అంతర్జాతీయ ది ఏషియన్ అసోసియేషన్ ఫర్ లాంగ్వేజ్ అసెస్మెంట్ సదస్సులో తన పరిశోధన పత్రాన్ని సమర్పించుటకు ఎన్నికైనారు. వంగర లక్ష్మణ్ " ఏ క్వాలిటీ స్టడీ ఆన్ ఇంగ్లీష్ ఆజ్ సెకండ్ లాంగ్వేజ్ బిలీవ్స్ అండ్ ప్రాక్టీస్ ఆన్ లాంగ్వేజ్ అసెస్మెంట్ ఇన్ ద తెలంగాణ కాంటెక్స్ట్ "అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని ఇట్టి ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సదస్సులో సమర్పించనున్నారు.వంగర లక్ష్మణ్ టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ముంబై నుండి ఎడ్యుకేషన్ లో పీహెచ్డీ చేయుచున్నారు. ఈయన స్టేట్ ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ గా కూడా ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమంలో కీలక పాత్ర పోషిస్తున్నారు విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ తయారీలో కూడా ముఖ్య పాత్ర పోషిస్తున్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, మరియు ఉపాధ్యాయ బృందం తనను అభినందిస్తూ ఇలాంటి నిత్య విద్యార్థిగా ఉండే ఉపాధ్యాయుడు మా పాఠశాలలో పనిచేయడం గర్వకారణం అని తెలియజేశారు.

## చల్లా పాపిరెడ్డిచే రావి వేప మొక్కలను నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 21:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు చల్లా పాపిరెడ్డి మాతృమూర్తి చల్లా లక్ష్మి స్వర్గస్తులైనందున దశదిన సందర్భంగా వారి కుమారుడు చల్లా పాపిరెడ్డి వారి కోరిక మేరకు పట్టణ మాజీ సర్పంచ్ చల్లా చెన్నకేశవరెడ్డి, ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య చల్లా పాపిరెడ్డి చే రావి వేప మొక్కలు నాటించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ మానవాళి ప్రాణకోటి జీవులకు చెట్లే మూలాధారం అన్నారు. ఈ స్మశాన వాటికలో ప్రజలకు పక్షులకు మంచి గాలి నీడ కావాలన్నా చెట్లు ఉండడం ముఖ్య ఉద్దేశం అన్నారు. స్వయంకృషితో పర్యావరణం పరిరక్షణ కొరకు పాటుపడుతూ మొక్కలను నాటడం సంరక్షణ చేసి చెట్లను పెంచడం గొప్ప విషయం అన్నారు. పాలేరు దళిత కుటుంబంలో జన్మించిన శ్రమజీవి వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కృషిని కొనసాగించడానికి సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం వెంటనే గుర్తించాలన్నారు. నాటించిన మొక్కలను పోషించి చెట్లను పెంచే బాధ్యత నాదేనని వటవృక్షాలు కావాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ రిటైర్ ఏ ఈ చల్లా రఘువోత్తమరెడ్డి గోదాముల చల్లా శ్రీనివాసరెడ్డి ఝాన్సీ మెడికల్ స్టోర్ చల్లా లక్ష్మారెడ్డి మండల నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి మరియు రావుల వాసుదేవ రెడ్డి చల్లా వెంకటేశ్వర రెడ్డి చల్లా ఉప్పల్ రెడ్డి వెంకట్ రెడ్డి వారి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా "ఉల్లాస్" కార్యక్రమంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం

- నెక్కొండ మండల విద్యాధికారి రత్నమాల





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామపంచాయతీల వివోలకు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉల్లాస్ కార్యక్రమం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల నెక్కొండ యందు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి రత్నమాల అధ్యక్షత వహించి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వివోలు మరియు గ్రామ ప్రజల సహకారంతో 100% అక్షరాస్యతను సాధించే బాధ్యత మీపై ఉందని ఆయా గ్రామాల వివోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నెక్కొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, పాల్గొని మాట్లాడుతూ ప్రతిరోజు మీ మీ గ్రామాల్లో వాలంటరీ టీచర్స్ ను ఉత్తేజపరిచి 100% అక్షరాస్యులుగా మార్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ సందర్శించడం జరిగినది.అదేవిధంగా వయోజన విద్యపై ఇచ్చిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు అదేవిధంగా ఉల్లాస ప్రాముఖ్యతను కూడా వివరించారు.మండల ఏపీవో కిరణ్ మాట్లాడుతూ మహిళా సంఘాలను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని వివోలకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ నుండి అనిల్ మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ సంఘాల గురించి వివరించినారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా ప్రతాప్ మరియు రామ్మోహన్ అదేవిధంగా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, పిసిసి సభ్యులు సొంటి రెడ్డి.



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 21:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులుకాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా పాపిరెడ్డి మాతృమూర్తి గారైన చల్లా లక్ష్మి వారు గత కొన్ని రోజుల క్రితం మరణించగా,వారి దశదిన కార్యక్రమానికి విచ్చేసి వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట నియోజకవర్గశాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్లు మదాటి శ్రీనివాస్,లావుద్యా తిరుమల్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, మండలఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్ యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్, చల్లా శ్రీపాల్ రెడ్డి,మెర్గు విజయ్,సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామరాపు శిరీష రాము మెట్టు నర్సింహా రెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు, పేరాల ఉపేందర్,చిన్నూరి కార్తీక్,తాళ్లపెల్లి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అవసరానికే యూరియా కొనుగోలు చేయాలి

- విద్యార్థులకు శ్రేష్టమైన ఆహారం పెట్టాలి:

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్ట్ 21:** గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం మండలంలో ఫర్టిలైజర్ దుకాణాలను, పాలిటెక్నిక్, జిల్లా పరిషత్ ఉన్నత పతశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ నిలవలను రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాఊ పోలీస్, యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని యూరియా గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, రైతులు ప్రస్తుత అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. క్కువ రద్దీ కాకుండా.. ఉదయాన్నే షాప్ లను తెరవాలని...రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫర అవుతోందని.. రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు. ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన, అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని అన్నారు. అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలను తనిఖీ చేసి కిచెన్ షెడ్, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన పరిశుభ్రమమైన వేడి వేడి ఆహార పదార్థాలను వడ్డించాలని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు టీచర్లు సులభమైన, అర్థవంతమైన పద్దతిలో పాటాలు నేర్పాలని అన్నారు. ఆయన వెంట స్థానిక ఎస్సై మురళీధర్ రాజు ఆర్టీవో నెంబర్ రావుల మురళి అధికారులు పాల్గొన్నారు..

## ముప్పై మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణి చేసిన అధికారులు



**తొలి అక్షరం/దంతాలపల్లి ఆగస్ట్ 21:** దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం వద్ద యూరియా పంపిణీ చేయడం జరిగింది.ఈ యూరియా పంపిణి కార్యక్రమం తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి, వ్యవసాయ అధికారి వాహిని, ఎస్సై రాజు వీరి ముగ్గురి సమక్షంలో ఇలాంటి ఇబ్బందులు కలుగకుండా పంపిణి చేశారు. మొత్తం ముప్పై మెట్రిక్ టన్నుల యూరియాను ప్రశాంతమైన వాతావరణంలో రైతులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ ఖరీఫ్ సీజన్కు గాను సరిపోయే యూరియా అందుబాటులోకి రానుంది. కావున రైతులెవరు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి వాహిని తెలపడం జరిగింది.

## ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

- 71 మందికి వైద్య పరీక్షలు:

ఎం.ఎల్.హెచ్. పి అంజలి



**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 21:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశాల మేరకు కౌసల్య దేవి పల్లి ఉపకేంద్రము బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో 71 మందికి బిపి మరియు షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవలసిన తాగే నీరు తినే ఆహార పదార్థాలు జాగ్రత్తలు వారంలో రెండు రోజులు మంగళవారం మరియు శుక్రవారం రోజు ఇంట్లో వాడుకునే నీరు నిల్వ చేసుకునే పాత్రలు శుభ్రం చేసి ఆరబెట్టాలని ఎం.ఎల్.హెచ్.పి జి. అంజలి గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, ఆశాలు ధనమ్మ, ఉపేంద్ర, పద్మ. తో పాటుతదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని ఆహ్వానించిన తీజ్ కమిటీ సభ్యులు



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు 21:** నర్సింహులపేట మండలంలోని బంజారా హిల్స్ యూనియన్ తీజ్ కమిటీ సభ్యులు గురువారం మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను కలిసి తీజ్ నిమజ్జన ఉత్సవానికి ఆహ్వానించారు.ఈనెల 24వ తేదీన తీజ్ నిమజ్జనానికి రావాలని తీజ్ కమిటీ ఎస్పీ ను తప్పక కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు.ఎస్పీని కలిసిన వారిలో ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు దస్రు నాయక్,మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయక్, తీజ్ కమిటీ అధ్యక్షుడు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షుడుభూక్యా రమేష్ నాయక్, కమిటీ సభ్యులు వీరన్న , రాజ్ కూమార్,శంకర్,రమేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

### మృతుడు దుంపల రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరమార్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామానికి చెందిన సీపీఎం జిల్లా నాయకులు దుంపల రామ్ రెడ్డి మరణించగా వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ జట్టుకు ఎంపిక

**- తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మహబూబాబాద్ విద్యార్థులు...**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 21:** 44 వ సబ్ జూనియర్ నేషనల్ షూటింగ్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టు కు మహబూబాబాద్ తెలంగాణా మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన కె అశ్వసాయి తేజ, బి ఉమేష్, డి యశ్వంత్ ఎంపిక అయ్యారని స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. పి ఈ టి నసీరుద్దీన్ మాట్లాడుతూ క్రీడాకారులు ఈ నెల 22 నుండి 24 వరకు బీహార్ రాష్ట్రం బోధగయలో జరిగే సబ్ జూనియర్ నేషనల్ షూటింగ్ బాల్ పోటీలో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొననున్నారని తెలిపారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ బీహార్ లో జరిగే నేషనల్స్ లో అద్భుత ప్రతిభ కనబరచి తెలంగాణ స్టేట్ ను ఈ పోటీల్లో విజేతగా నిలిపి మహబూబాబాద్ జిల్లా కు,మైనార్టీ స్కూల్ కు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు, పి ఈ టి నసీరుద్దీన్, క్రీడాకారులకు తెలంగాణ రాష్ట షూటింగ్ బాల్ సెక్రటరీ సిహెచ్ ఐలయ్య,మహబుబాబాద్ జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఓ జ్యోతి అభినందనలు తెలియచేశారు.

# నీర్నంల గ్రామంలో ఘనంగా బోనాల పండుగ





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 21:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో ఘనంగా బోనాల పండుగను నిర్వహించినారు ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వారి యొక్క మొక్కులను అమ్మవార్లకు చెల్లించినారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామ పెద్దలుమాజీ సర్పంచ్ లుఆవుల ఎల్లయ్య బోయిని బోయిని ఆనంద్ ఆవుల పద్మ నరసింహా మాజీ ఎంపీటీసీలు రామ్ సునీత శివకుమార్ నాగటి ఉపేందర్ కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి వడ్డెర సంఘం రాష్ట్రకార్యదర్శి సామాజిక కార్యకర్త ఆలకుంట్ల రాజు ఆవుల సత్యనారాయణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి సామాజిక కార్యకర్త నోముల యాదగిరి ఆవుల పర్వతాలుగ్రామ యువకులు బొల్లం. సతీష్పెరమండ్ల నవీన్ఆవుల శ్రీధర్ నోముల స్వామి నోముల విష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీటీసీ జనంపల్లి



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 21:** రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన గాదే రాములు అనారోగ్యంతో మృతి చెందినాడు ప్రసన్న రత్నాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమవరం సుధీర్ బాబు సూచన మేరకు ఫౌండేషన్ సభ్యుల ద్వారా వారి కుటుంబాన్ని పరామర్శించి 5000/- ఆర్థిక సహాయం అందించారు ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మండల నాయకులు మిర్యాల మల్లేష్, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు జాల అమర్నాథ్ రెడ్డి, గాదె శ్రీకాంత్, గాదె మల్లేష్, బాసాని రాజు,గాదె నవీన్,గాదె నరేష్ పాల్గొన్నారు

# భూ ప్రపంచం ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

**ప్రజా కళాకారులు ఉంటారు: ప్రజావాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న**





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 21:** తేనెతో నిండిన తియ్యటి పండ్లు ప్రజానాట్యమండలి కళాకారులని, నిస్వార్ధంగా, నిస్వార్ధంగా ప్రజాకళను బ్రతికిస్తున్నారని ప్రజావాగయకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రెండోరోజు జరిగిన వీధి నాటకోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తరాలు మారిన ప్రజా కళాకారుల స్వరాలు మారవని ఈ భూ ప్రపంచం ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని పోరాటము ఉంటుందని పోరాట ఆయుధాలుగా మలిచే కళారూపాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. ప్రాణం పోయినా ప్రజా కళారూపాలు ఆపని శబ్ద రష్మీ ఆశయాల సాధన కోసం మనమందరము ఎందుకు పోవాలని పిలుపునిచ్చారు. పాటతో నైజాం నవాబు గుండెల్లో తూటాల పేలిన సుద్దాల హనుమంతు నడయాడిన నేల రామన్నపేట ప్రజా కళాకారులతో నేడు పునీతమైందని ఇలాంటి మహోన్నతమైన ప్రజా కళారూపాల ప్రదర్శన నిర్వహించడం ప్రజా కళాలను నిజంగానే బ్రతికించడం అని అన్నారు. తాను ప్రజాప్రతినిధిగా ఎన్నడూ ఫీల్ కాలేదని ప్రజా కలలే తనను ప్రజా ప్రతినిధిగా చేశాయని ఈ పదవి ప్రజా కళాకారులకే అంకితం అని ప్రతి కళాకారుడి గొంతుక వినిపించడం కోసమే శాసనమండలిలో అడుగుపెట్టానని తెలియజేశారు. అనంతరం ప్రజానాట్యమండలి కళాకారుల వీధి నాటకాలు ప్రజల్ని ఆకర్షించాయి అది నాదే ఇది నాదే,ఆడపిల్ల ఒగ్గు కథ,రైతు బతుకు హరే రామ రామా,హరి అనే సామాజిక నాటకాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు వేముల ఆనంద్, కట్టా నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవారి గోవర్ధన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్,ఈర్లపల్లి ముత్యాలు, దేశపాక రవి కుమ్మరి శంకర్,తదితరులు పాల్గొన్నారు

# మాతృమూర్తికి నివాళులర్పించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 21:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ"శే" గడ్డం రంగారెడ్డి సతీమణి గడ్డం గోపమ్మ ఇటీవల మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ వెంటనే వారి నివాసం అయిన గుండెపుడి గ్రామానికి చేరుకొని గోపమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొంపల్లి శ్రీనివాసరెడ్డి కొంపల్లి శ్రీధర్ రెడ్డి గడ్డం వెంకట రెడ్డి, గడ్డం విద్యాసాగర్ రెడ్డి, గడ్డం దామోదర్ రెడ్డి, గాయం జగదీశ్వర్ రెడ్డి,కొంపల్లి వేణుగోపాల్ రెడ్డి,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, పసునూటి మల్లారెడ్డి,రామగాని లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

# సిపిఎస్ రద్దును ప్రభుత్వం పెడచెవిన పెట్టింది

**సెప్టెంబర్ 1న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి**

**పిఆర్టీయు అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి**



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 21:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం 1వ తేదీ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పిఆర్టీయూ టిఎస్ ఆధ్వర్యములో సెప్టెంబర్ 01 వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,మరిపెడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈ.అనంతరావు మరిపెడ పిఆర్టీయూ శ్రేణులతో కలిసి మధ్యాహ్న భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ నందు గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది అన్నారు. సీపీస్ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, సీపీస్ రద్దు అయ్యేంత వరకు పి ఆర్టీయూ పోరాటం సాగిస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసే ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న జరిగే ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమానికి ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జనరల్ సిఎల్ రోజ్, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేస్తున్నందున మండలం లోని పిఆర్టీయూ ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో హాజరై ధర్నాని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి సిపిఎస్ రద్దు చేయాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వానికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్,మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ రాష్ట్ర బాధ్యులు దోమల లింగయ్య,సునీల్ కుమార్,దత్త ప్రసాద్,జిల్లా బాధ్యులు గండి.కరుణాకర్, సరోజ,గుర్రం వెంకన్న,మండల బాధ్యులు లెనిన్,రవి,జహేదా బేగం,శ్రీను,మంగిలాల్,వెంకటేశ్వరావు, రాజకుమారి,స్వప్న,శౌరి నివేదిత,ప్రకాష్,శ్రీశైలం,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గ సాధనకు ఉద్యమించాలి

**• దాసరి మల్లేశం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 21:** రామన్నపేట రహదారి బంగ్లాలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో దాసరి మల్లేశం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గ సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు గతంలో నియోజకవర్గ సాధనకు ఢిల్లీ నేతలను కలిసి ఏర్పాటుకు ప్రయత్నాలు చేయడం జరిగింది రామన్నపేట నియోజకవర్గానికి పూర్వవైభవం తీసుకువచ్చే విధంగా అన్ని పక్షాలు కలిసి వచ్చి ఉద్యమించవలసిన సమయం ఆసన్నమైంది రాజకీయాల కతీతంగా అందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములై సాధించే వరకు అహర్నిశలు కృషి చేయాలని రామన్నపేట నియోజకవర్గం 1952 లో ఏర్పడి నియోజకవర్గం వారు ఎమ్మెల్యేలు మంత్రులుగాగా కొనసాగడం జరిగింది నియోజకవర్గం పునర్విభజన కార్యక్రమం దేశవ్యాప్తంగా సర్వే జరుగుచున్నది ఈ అవకాశం డిసెంబర్ 2026 వరకు ఒక నివేదిక పంపే అవకాశం ఉన్నందున ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత వాసినిగా మీ అందరిని కలుపుకొని ఢిల్లీ వరకు ఈ పోరాటాన్ని తీసుకెళ్లి నియోజకవర్గం సాధించే వరకు విశ్రమించనని తెలిపారు రామన్నపేట రైల్వే స్టేషన్ లో గతంలో నిలిపిన రైళ్ళను మల్ల యధావిధిగా నిలుపుదల కొనసాగించేందుకు ఈ ప్రాంత వాసులతో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మళ్ళీ అట్టి రైళ్లను నిలిపే విధంగా కృషి చేస్తానని తెలిపారు ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ కన్నేకంటి వెంకటేశ్వరాచారి కొమ్ము యాదయ్య సిందం లింగయ్య కట్కూరి బిక్షపతి కూనూరు సుధాకర్ నకిరేకంటి సుదర్శన్ గుండాల అంజయ్య ఏలూరి రవి యాదాసు లక్ష్మణ్ శుభకోటి శశి కృష్ణా చారి ఊట్కూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# పిల్లలకు ఆస్తులు ఇవ్వడం కంటే చెట్లను పెంచడం నేర్పాలి

**• హరిత మిత్ర అవార్డు గ్రహీత.... దైద వెంకన్న**




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 21:** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల రంజిత్,వెంకటలక్ష్మి కుమారుడు డాక్టర్ శిరీష్ కుమార్,డాక్టర్ అంజలి పెళ్లి రోజు. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి వారికి మందరం.షో మొక్కలు బహుకరించారు. వెంకన్న మాట్లాడుతూ ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 17 సంవత్సరాలుగా రాబోయే భావితరాలకు కోసం నా జీవితం చేసి అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని పరిరక్షించేందుకు నా భాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నాను. మీరు కూడా మీ వంతు కృషి చెయ్యాలని అన్నారు. మీకు టైమ్ లేకుంటే మాకు చెప్పితే మీ పేరుతో మేము మొక్కలు నటుతమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండాల నర్సయ్య,గుడెల్లి బిక్షపతి,దొనుక ఉప్పలయ్య,టీచర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి: సిపిఎం



**తొలి అక్షరం/మిర్యాలగూడ, ఆగస్టు 21:** మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వల్ల, రైతులకుసరైన సలహాలు ఇవ్వకపోవడం వల్ల ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జలాశయాలలో సమృద్ధిగా నీరు ఉండడంతో ఆయకట్టు కింద పూర్తిగా సాగులోకి వచ్చింది అన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నాటు వేసిన పైర్లు నెలరోజులు దాటుతున్నప్పటికీ యూరియా వేయక పోవడం వల్ల వరి పైర్లు దెబ్బతింటున్నాయన్నారు. రోజుల తరబడి ప్రాథమిక సహకార సంఘాల వద్ద పడికాపులు కాయాల్సి వస్తుందన్నారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలో సాగు విస్తీర్ణం బట్టి యుద్ధ ప్రాతిపదికన మండలంలోని అన్ని సహకార సంఘాలకు, ఫర్టిలైజర్ షాపులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేమిడాల బిక్షం, వల్లమల్ల ఎల్లయ్య, బ్రహ్మాచారి, బొమ్మగాని సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ తీసుకున్న రైల్వే ఉద్యోగికు సన్మానం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 21:** ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ మహబూబాబాద్ బ్రాంచ్ తరపున సౌత్ సెంట్రల్ రైల్వేలోని ఎస్ ఎస్ ఇ పీడబ్ల్యూవే మహబూబాబాద్ సెక్షన్ లో ఆఫీస్ సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న గిరిజన ముద్దుబిడ్డ అంబేద్కర్ వాది బాధావత్ రాజు నాయక్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటనారాయణ పర్యవేక్షణలో సోషియా ఎకనామిక్ అండ్ పొలిటికల్ ఎంపవర్మెంట్ ఆఫ్ ట్రైబల్ ఉమెన్స్ అనే అంశంపై చేసిన పరిశోధన కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి, మిఠాయిలు తినిపించి మన అందరి దిక్సూచి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాగా తను కూడా అత్యుత్తమ స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ బ్రాంచ్ సెక్రటరీ హరికృష్ణ దాసరి,ట్రెజరర్ చింతామల్ల ప్రతాప్, అసిస్టెంట్ సెక్రటరీ కొలిపాక రాజు, యూత్ ప్రెసిడెంట్ వెంకటరత్నం స్టోర్ క్లర్కు, మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రటరీ ఆవుల యుగంధర్, బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# యూరియా ఇవ్వకపోతే ఇక తీవ్ర ఉద్యమమే...

**మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 21:** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీలకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు 51సార్లు డిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అన్నారు

# అగ్ని - 5 బాలిస్టిక్ క్షిపణి విజయవంతం

**• ఈ విజయంతో భారతదేశం మరోసారి ప్రపంచ వేదికపై తన అణు శక్తిని ఘనంగా చాటింది: భాజపా పట్టణ అధ్యక్షుడు కొరమోని హరి భూషణ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 21:** ఒడిశా రాష్ట్రంలోని చాందిపూర్‌లో 2025 ఆగస్టు 20న భారత రక్షణ శక్తికి ప్రతీకగా నిలిచే అగ్ని-5 బాలిస్టిక్ క్షిపణి విజయవంతంగా పరీక్షించబడిన సందర్భంగా షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు, మాజీ సైనికుడు కోరమోని హరి భూషణ్ పటేల్ దేశ ప్రజల తరఫున అపారమైన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ మహత్తర విజయాన్ని సాధించిన రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ ( డిఆర్డిఓ ) శాస్త్రవేత్తలకు, అలాగే స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ అధికారులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా దేశాన్ని అణు శక్తివంతం చేసి, సురక్షితంగా నిలిపేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్న మన గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మరియు రక్షణ శాఖ సంబంధిత ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో భారతదేశం మరోసారి ప్రపంచ వేదికపై తన అణు శక్తిని ఘనంగా చాటిందని ఆయన పేర్కొన్నారు.

# కేశంపేటలో బీఆర్ఎస్ నాయకులను పరామర్శించి, మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**• తొమ్మిది రేకుల, లేమామిడిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ • నేరుగా లబ్ధిదారుల గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల చేతులమీదుగా చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/కేశంపేట, ఆగస్టు 21:** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం బీఆర్ఎస్ తొమ్మిది రేకుల గ్రామ కమిటీ అధ్యక్షులు గోష్క నర్సిమా, నాగిళ్ళ బాలరాజ్,లేమామిడి మాజీ ఉపసర్పంచ్ మన్మధ రెడ్డి,యండి బషీద్ లు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలకు గురైన కారణంగా వారి స్వగృహాలకు స్థానిక మండల నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. అలాగే కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బుడుగు బాలయ్య మరియు లేమామిడి గ్రామానికి చెందిన వెంకట లక్ష్మమ్మ లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులనుస్థానిక నాయకుల చేతులమీదుగా లబ్దిదారులకు చెక్కులు అందజేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలు అత్యవసర వైద్య సహాయార్థం సీఎంఆర్ఎఫ్ మరియు LOCల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేశంపేట వైస్ ఎంపిపి సురేందర్,కేశంపేట మాజీ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి,తొమిది రేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్,మాజీ ఎంపిటిసి యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి,లేమామిడి మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్,పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాంచందర్,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,లింగందాన మాజీ సర్పంచ్ మధుసూదన్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ గుప్త,బిఆర్ఎస్ నాయకులు నాగరాజు,నాగిళ్ళ వెంకటేష్,రామస్వామి,తిరుపతి రెడ్డి,జగన్ రెడ్డి, క్రిష్ణ,ఆంజనేయులు,యాదయ్య గౌడ్,మల్లేష్, అమరేందర్ రెడ్డి,ఫైజాన్, తలసాని ప్రవీణ్ రెడ్డి,రామాంజన్, రజినీకాంత్ గౌడ్,మురళి నాగరాజు కిషోర్తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యమున్న రంగాన్ని ఎంచుకోండి... అందులో విజయం సాధించండి


**ఎంచుకున్న రంగంలో విజయంలో ఎంతో ఆత్మ సంతృప్తిని ఇస్తుంది**

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**విఘ్నేశ్వర సౌండ్, ఫ్లవర్ డెకరేషన్ స్టోర్ ప్రారంభోత్సవం**

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**






**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 21:** తమకు నైపుణ్యమున్న రంగం ఎంచుకున్నప్పుడు అందులో కచ్చితంగా మనం విజయం సాధిస్తామని, ఆ సాధించిన విజయం మనకెంతో ఆత్మ సంతృప్తినిస్తుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని మల్లికార్జున కాలనీలో మురళి, చందు మరియు అంజి ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర సౌండ్ మరియు ఫ్లవర్ డెకరేషన్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని యజమానులు సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విఘ్నేశ్వర సౌండ్ మరియు ఫ్లవర్ డెకరేషన్ స్టోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వశక్తితో తమకు నైపుణ్యమున్న రంగం ఎంచుకొని ఎన్నో అద్భుత విషయాలు సృష్టిస్తున్నారని, షాపు యజమానులైన మురళి, అంజి, చందులను ప్రత్యేకంగా అభినందిస్తూ, నూతన ప్రారంభోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపార రంగంలో వారు మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమ్మదానం మాజీ సర్పంచ్ నర్సింలు, పోమాలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మానస యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు కమ్మదనం కిరణ్ కుమార్ గౌడ్, రమణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాగిల్ల వెంకటేష్, జయంత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, శ్రీశైలం, శివ చారి, దినేష్ సాగర్, ప్యాట అశోక్, మధు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నిడదవెల్లి పాఠశాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాను

**• ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి • పాఠశాలకు టాయిలెట్స్ రూములు లేవని ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థులు • సొంతంగా అతి త్వరలో పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు చేయిస్తానని హామీ**





**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 21:** విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేయడం అత్యంత అవసరమని వారికి అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో నా వంతు సహాయ సహకారం ఉంటుందని, విద్యార్థుల విద్యా భవిష్యత్తు బలమైన పునాదిల నిలవాలంటే వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటుతోనే సాధ్యమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. నిడదవెల్లి పాఠశాల ఉపాధ్యాయుల, విద్యార్థుల ఆహ్వానం మేరకు స్థానిక మండల నాయకులతో కలిసి నిడదవెల్లి పాఠశాలను సందర్శించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలలో ఉన్న సమస్యలను ముఖ్యంగా టాయిలెట్స్ రూమ్స్ లేవని వాటి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా తన సొంత నిధులతో పాఠశాలలో ఉన్న టాయిలెట్స్ రూములని అతి త్వరలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు అంతేకాకుండా పాఠశాలకు ఏరకమైన మౌలిక సమస్యలు ఉన్న తన వద్దకు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. అతి త్వరలో టాయిలెట్స్ రూములని నిర్మాణం పూర్తి చేయిస్తానని విద్యార్థులకు హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కేశంపేట వైస్ ఎంపీపీ సురేందర్, తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గాడ్, మాజీ ఎంపిటిసి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ రామ్ రెడ్డి, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రామచందర్, పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నాగిల్ల వెంకటేష్, జయంత్ రెడ్డి, నాగరాజు, ఉమాపతి, పల్లాటి క్రిష్ణయ్య, రామస్వామి, తిరుపతి రెడ్డి, జగన్ రెడ్డి, ఆంజనేయులు, యాదయ్య గౌడ్, క్రిష్ణ, ఫైజాన్, తలసాని ప్రవీణ్ రెడ్డి, రామాంజన్, రజనీకాంత్ గౌడ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన బోయిని నాగరాజుకు ఆర్థిక సహాయం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరేళ్ల గ్రామానికి చెందిన బోయిని నాగరాజు రెండు రోజుల క్రితం ఆక్సిడెంట్ జరిగి ఐసీయూలో చికిత్స పొందుతున్న వారిని కూరేళ్ల తాజామాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఅరెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 10,000/-లు,మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ 5000/- ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఅరెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్,సెక్రటరీ గడ్డం అశోక్, బిఅరెస్ నాయకులు భాషబోయిన నరేష్ యాదవ్, బూర్గు భాషయ్య,బీజేపీ నాయకులు బూర్గు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామానికి చెందిన గుండు మల్లేష్ ఆటో నడుపుతూ జీవితం గడిపేవారు. తనకు యాక్సిడెంట్ అవ్వడం వలన అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. చాలా నిరుపేద కుటుంబం. సమాచారం తెలిసిన వెంటనే ఎజేఆర్ ఫౌండేషన్ అధినేత 5000/-రూపాయలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో వెల్వర్తి గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ డిసిసిబి చైర్మన్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన రేగు చంద్రశేఖర్ కుమార్తెతో మాజీ ఎంపిటిసి కల్నె ఐలయ్య కుమారుడికి జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మరియు మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేష్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పారుపల్లిలో చెక్ డ్యామ్ ధ్వంసం


**- పునరుద్ధరించాలని ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కి ఫిర్యాదు**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామం గురువారం భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ తరపున తహశీల్దార్ కి పారుపల్లి గ్రామ శివారులో బిక్కేరు వాగుపై గత నాలుగు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం నుండి ఎనర్జీస్ నిధుల కింద చెక్ డ్యామ్ మంజూరు కావడం జరిగిందని డ్యామ్ నిర్మాణం జరిగిందని భూగర్భ జలాలు పెరిగి రైతులు సంతోషంగా ఉన్న తరుణంలో నేడు కొంతమంది దానిని ధ్వంసం చేస్తున్నారని విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని తహశీల్దార్ కి చేసిన పిర్యాదులో పై ఫోటోలు వీడియోలు వాట్సాప్ ద్వారా సేకరించి ఫిర్యాదు చేయడం జరుగుతున్నదని తక్షణమే స్పందించి వారిపై చర్యలు తీసుకొని తిరిగి డ్యామ్ పునరుద్ధరించడానికి ప్రయత్నం చేయాలని బదిపడిగా హరీష్ రెడ్డి తహశీల్దార్ కి వాట్సప్ ద్వారా పిర్యాదు చేసారు.

# యువకుడు అదృశ్యం

**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 21:** కేసముద్రం స్టేషన్ కి చెందిన 19.08.2025 రోజున కొత్త సునీత్ తండ్రి శ్రీనివాస్ వ:25 సం. కులం: ఆర్య వైశ్య, వృత్తి: సాఫ్ట్ వేర్ అను వ్యక్తి తన ఇంటి నుండి సాయంత్రం 4 గంటల సమయమున బయటికి వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదు, అతని కుటుంబ సభ్యులు వారి బంధువుల ఇండ్లలో వెతికి ఎక్కడ ఆచూకి లభ్యం కానందున అతని తండ్రి కొత్త శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేస్తున్న ఎస్ఐ మురళీధర్ రాజు తెలిపారు,



## నానో యూరియా నానో డిఏపి వినియోగంపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో రైతులకు నానో యూరియా మరియు నానో డిఏపి వినియోగంపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నానో యూరియా మరియు నానో డిఏపి వాడకంతో పంటలకు కలిగే లాభాలు, వాడకం విధానం గురించి రైతులకు వివరించడం జరిగింది. నానో యూరియా వినియోగంతో పెట్టుబడి తక్కువ, ప్రయోజనం ఎక్కువ ఉంటుందని, యూరియా బస్తా ధర రూ. 266 ఉంటే నానో యూరియా 500ml బాటిల్ ధర రూ. 225 కే లభిస్తుందని, అర లీటర్ నానో యూరియా ఒక బస్తా యూరియా తో సమానమని వివరించడం జరిగింది. రైతులు వ్యక్తపరిచిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని పూజ, వ్యవసాయ విస్తరణ అధికారులు సరిత, సౌమ్య, క్రాంతి, వేణు మరియు మనీషా పాల్గొన్నారు.

## మల్లాపురం ఊరు చెరువు అలుగు పారుతుండడంతో కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం ఊరు చెరువు అలుగు పారుతుండడంతో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది మరియు గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించడం జరిగింది. ఉప సర్పంచ్ పల్లెపాటి మాధవులు, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఒగ్గు మల్లేష్, మాజీ వార్డ్ మెంబర్ కర్రె చంద్రశేఖర్, బిఆర్ఎస్వి మండల ఉపాధ్యక్షులు మోటే శేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుచ్చుల నరసింహులు, పల్లెపాటి సత్యనారాయణ , పిట్టల ఆంజనేయులు, ఒగ్గు కృష్ణ , గౌడ కరుణాకర్, ఓరుగంటి శ్రీధర్, చల్లూరి సురేష్, ఒగ్గు శేఖర్, కర్రె మల్లేష్, రాజ్ కుమార్, ఒగ్గు శ్రీకాంత్ ,ఒగ్గు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమము

**నరసింహుల పేట డిప్యూటీ తహాశిల్దార్ జేర్పుల సుధాకర్ నాయక్, వసంత కుమారి దంపతుల చేతుల మీదుగా మహా అన్నదానం....**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 21:** మహబూబాబాద్ పట్టణ కేంద్రం ప్రతిపాక రోడ్ లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రతి గురువారం మహా



అన్నదాన కార్యక్రమం ఉంటుంది. అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహుల పేట డిప్యూటీ తాహాసిల్దార్ జేర్పుల సుధాకర్ నాయక్, వసంత కుమారి దంపతులు విచ్చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. సుధాకర్ నాయక్ మాట్లాడుతూ షిరిడి సాయిబాబా దేవుని పూజించడం వల్ల నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను.సాయిబాబా కృప వల్లనే సంతోషంగా, ఆయురారోగ్యాలతో మా కుటుంబం ఎల్లవేళలా సంతోషంగా ఉంటుంది. అన్నదాన చేయడం వల్ల పుణ్యం కలుగుతుందని నేను భావించాను. శ్రీ షిరిడి సాయిబాబా సేవా సంస్థ నిర్వాహకులు నందనం కమల్ కుమార్,ఇమ్మిడి చంద్రప్రకాష్, బొడ్ల రామకృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పల్లెర్ల ఎక్స్ రోడ్డు నుండి ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం వరకు బిటి రోడ్డు మరమత్తులు చేపట్టాలి

● సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో సిపిఎం పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నది.పల్లెర్ల ఎక్స్ రోడ్డు నుంచి పల్లెర్ల గ్రామం నుండి ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం వరకు ఉన్న బీటీ రోడ్డు అధ్వానమైన స్థితిలో ఉన్నది. దానివల్ల ప్రయాణికులు అస్తవ్యస్తంగా మారిన రోడ్డుపైన ప్రయాణం చేయటానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా ప్రధానమైన రోడ్డు వందమంది పోయే రోడ్డు ఆత్మకూరు మండలానికి పోయే ప్రధానమైన రోడ్డు వందలాదిమంది పోయే రోడ్డు ఈ రోడ్డు చాలా కాలం నుండి ఏళ్ల తరబడి దశాబ్దాల తరబడి ఈ రోడ్డు ఈ వర్షాకాలంలో గుంతలు పడి వాహనాదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వము తక్షణమే నిధులు కేటాయించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఆలేరు నియోజవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య మీరు ఒక్క సరి ఈ రోడ్ వెంట ప్రయాణం చేయాలి ఇక్కడికి వచ్చి రోడ్డు పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ రోడ్డుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాం.ఈ నెల 28,29,30 తేదీన ఈ అంశంపై తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించబోతున్నం.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి వేముల బిక్షం,గ్రామ కార్యదర్శి గునబాయిన స్వామి, సీనియర్ నాయకులు వి గోపాల్ రెడ్డి, నాయిని రాం రెడ్డి, సంగపక స్వామి ,ఎండీ హమీద్,లోడి గోపాల్ ,నాయిని కృష్ణ రెడ్డి , నాయిని యది రెడ్డి, కొమ్ము ఎల్లయ్య,స్వామి, తదితరుల పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన జాగృతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సింగన బోయిన మలేష్ యాదవ్‌కి సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ్ విద్యావంతుల వేదిక గౌరవ అధ్యక్షులు సింగన బోయిన మల్లేష్ యాదవ్ నూతనంగా జాగృతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా ఎన్నికైన సందర్భంగా యాదవ సంఘం జిల్లా నాయకులు శెట్టి బాలయ్య యాదవ్,యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్, గౌరవ సలహాదారు తోటకూర యాదయ్య యాదవ్, జీనియస్ స్కూల్ ప్రిన్సిపల్ సూర్యనారాయణ రెడ్డి, భాస్కర్ యాదవ్ , వల్లాల రాజు యాదవ్, నూతనంగా ఎన్నికైన ప్రిన్సిపల్ ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి ఆనంద్ యాదవ్, మాట్లాడుతూ బోనగిరి పట్టణంలో దాదాపుగా 25 సంవత్సరాలుగా విద్యారంగంలో రాణిస్తూ అనేకమంది విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు వాళ్ల అభ్యున్నతికి బాటలు వేసిన విద్యావేత్త సింగన బోయిన మల్లేష్ యాదవ్ ని అభినందిస్తూ ముమ్ముందు మరిన్ని పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## యాదగిరిగుట్టలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవనం

**కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదగిరిగుట్ట నూతన మున్సిపల్ భవనానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ మరియు మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, తహశీల్దార్ గణేష్ నాయక్, 1.వార్డు కౌన్సిలర్ అరుణ రాజేష్, 3.వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్, 4.వార్డ్ కౌన్సిలర్ సీసా విజయ్ కృష్ణ గౌడ్, 5.వార్డ్ కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, 6.వార్డు కౌన్సిలర్ బిట్టు సరోజ హరీష్, 8వ వార్డ్ కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ యాదవ్, 9వ వార్డు కౌన్సిలర్ అనిల్ యాదవ్, 10.వార్డ్ కౌన్సిలర్ ఆవుల మమత సాయి యాదవ్, 12వ వార్డ్ కౌన్సిలర్ బబ్బూరి మౌనిక శ్రీధర్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య యాదవ్, సయ్యద్ బాబా మరియు బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ కైరం కొండ వినోద్, గడ్డమీద మాదావులు గౌడ్,యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగ సత్యనారాయణ మరియు యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, అదేవిధంగా యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు మాజీ ధర్మకర్త పెల్లి శ్రీధర్ గౌడ్,మాజీ ఎంపిటిసి సాదునేని మధుకర్ రావు,ఆర్టీఏ నెంబర్ ఆకుల నరసింహ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారునికి నూతన పట్టు వస్త్రాలు బహుకరించిన భువనగిరి ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బండసోమారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు నూతన వస్త్రాలను అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెసు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో గౌడ కల్లు గీత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రతి గీత కార్మికునికి 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని. వైన్స్ లలో 25% కేటాయిస్తామని. కల్లుగీత కార్మికులు వృత్తిలో ప్రమాదాలు జరిగి చనిపోయిన గాయపడిన ప్రభుత్వ పరంగా ఇచ్చే ఎక్స్రేషియా 10 లక్షల రూపాయలకు పెంచుతామని వారి సంక్షేమానికి బడ్జెట్లో అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తామని చెప్పడం జరిగిందని అధికారంలోకి వచ్చి సుమారు 20 నెలలు గడిచిన ఇప్పటివరకు ఈ ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి ఇచ్చిన మాటకు కట్టుబడి లేదని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు అన్నారు. భువనగిరి పట్టణంలోని స్థానిక గెస్ట్ హౌస్లో కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు పాండాల మైసయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జయరాములు మాట్లాడుతూ చేతివృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ఓట్లు మాత్రం దండుకుంటున్నారని వారి సంక్షేమాన్ని మాత్రం విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే కల్లుగీత కార్మిక సంఘం కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్మించి అనేక హక్కులు సంఘం ఆధ్వర్యంలో సాధించుకోవడం జరిగిందని సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉద్యమాలు మాత్రమే పరిష్కారమని వాటికోసం గీత కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమాలలో పాల్గొని ప్రభుత్వాల మెడల్ వంచ వలసిన అవసరం ఉన్నదని తెలిపారు. ఇట్టి సమావేశంలో సంఘం మండల కార్యదర్శి మట్ట బాలరాజు ,జిల్లా నాయకులు కొండా అశోక్ ,రంగా కొండల్ , మచ్చ భాస్కర్, గడ్డమీది సోములు ,మండల నాయకులు గడ్డమీది చంద్రం, రాంపల్లి సోములు, వద్ధి బాలరాజు, గోదా సాయిలు,నల్ల మాస స్వామి, రంగస్వామి, దంతూరి వెంకటేష్, బోయిని నరసింహ, దూసరి మైసయ్య ,నాగెల్లి దానయ్య, గంధ మల్ల భాస్కర్, కాసుల రామలచ్చయ్య, డొంకన పాండురంగం, డొంకేన పాండు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిల గురుకులంలో ఆకతాయిల అరాచకత్వం అరికట్టాలి

● గురుకులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించాలి అమ్మాయిలకు రక్షణ కల్పించాలి ● ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు గురుకులంలో అమ్మాయిలపై ఆకతాయిల అరాచకత్వం అరికట్టాలని, గురుకులాల్లో అమ్మాయిల రక్షణ కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. గురువారం రోజున ఆలేరు పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కాసుల నరేష్ అధ్యక్షతన సర్వే, సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు మాట్లాడుతూ అమ్మాయిలా గురుకులంలో ఆరచకత్వం ఎక్కువైందని, తెలంగాణ విద్యా సంస్థలు అంటేనే గురుకులాలు అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, గురుకులాలకు రోజుకు ఘటనలు, ఫుడ్ పాయిజన్లు అమ్మాయిలపై దాడులు జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవరిస్తున్నారని, అమ్మాయిలపై రోజుకి దాడులు జరుగుతున్నా గాని పోలీస్ యంత్రాంగం గాని తగిన అధికారులు స్పందించకుండా కాలయాపన చేస్తా ఉన్నారు. అమ్మాయిలపై జరుగుతున్న దాడులకు రాష్ట్ర ప్రభుత్వం సిటీంలో ఉన్నా గాని షో టీమ్ లాగా మారిన పరిస్థితి ఉన్నది. అమ్మాయిలకు రక్షణగా గురుకులాల్లో సీసీ కెమెరాలను, నైట్ వాచ్మెన్ ఏర్పాటు చేయాలని, గురుకులం చుట్టు పహరి గోడ చిన్నగా ఉండటం వల్ల బయట వ్యక్తులు లోపల వచ్చే పరిస్థితి ఉన్నది కావున గోడలకు ఇనుప మేకులు ఏర్పాటు చేయాలని, గురుకులాల్లో మొత్తం 500 మంది విద్యార్థులకుఉన్న, రెండు వాష్ రూమ్ ఉన్నాయని, విద్యార్థులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందలేదని విద్యార్థులకు రావాల్సిన రెండు జతల దుస్తులు పంపిణీ చేయలేదు. కావున సంబంధిత అధికారులు స్పందించి గురుకులాల్లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా గురుకులాలకు బయట వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో రాకుండా పోలీస్ యంత్రాంగము గురుకులాల్లో రోజుకు రెండుసార్లు పర్యటించాలని, ఆలేరు గురుకులాల ప్రిన్సిపాల్ తన అదినంలోనే జరుగుతుందని, కావున వెంటనే ఉన్నటువంటి అధికారులు స్పందించి బయట వ్యక్తులు రాకుండా విద్యార్థులకు రక్షణగా ఉండాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నది లేనిఎడల పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి విద్యార్థులకు న్యాయం జరిగే వరకు విద్యార్థులకు రక్షణగా ఉండి పోరాడుతామని అన్నారు. ఇంకా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, కాసుల నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు నూతనంగా మంజూరు అయిన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధికారులు వీరారెడ్డి, కృష్ణారెడ్డి,మండల పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తహసీల్దార్ లావణ్య,తాజామాజీ ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ కొడిత్యాల నరెందర్ గుప్తా, ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జన్నాయికోడే నగేష్, మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, పోతగాని మల్లేశం, దొంతరబోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే : కుంభం

**- ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు : కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఆగష్టు : 21:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతాళ్ల గూడెం గ్రామంలో గురువారం రోజు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పని పూర్తయిన ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో యాదాద్రి భువనగిరి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా నాతాళ్ల గూడెం గ్రామాన్ని ఎంపిక చేసిన గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పైలెట్ ప్రాజెక్టును రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయిన జూకంటి మనోహర లింగస్వామి దంపతుల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# యూరియా కోసం ఎండలో గోస వెళ్లబుచ్చుతున్న రైతులు

**చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు**

**మరిపెడ మున్సిపల్ కేంద్రంలో రైతులతో రోడ్డుపై భారీ నిరసన**

**సిపిఎం మండల నాయకులు బాణాల రాజన్న**



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 21:** వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సీపీఎం మరిపెడ నాయకులు బాణాల రాజన్న డిమాండ్ చేశారు. మరిపెడ పట్టణంలోని బస్టాండ్ సెంటర్ ఆగ్రోస్ రైతు సెంటర్ వద్ద రైతుల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం నుండి 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయిస్తే 6.60 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారు. 4,23 లక్షల టన్నుల యూరియా లోటు ఏర్పడిందని అన్నారు. వానాకాలం సీజన్ కొనసాగుతుందని, రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులకు అవసరమైన యూరియా, డి ఏ పి, పురుగు మందు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరారు. యూరియాను రైతులకు అందించాలని కోరారు. యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నరు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకన్న, పాపయ్య, వెంకటయ్య, నెహ్రు, దశ్రు, మలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

**- పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్**

**తొలి అక్షరం/పెద్దపల్లి జిల్లా.ఓదెల: ఆగస్టు 21:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల గ్రామాలలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం అని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.పై అధికారుల ఉత్తర్వుల మేరకు ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం, గుంపుల శ్రీరామభద్ర దేవాలయం, ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు, కార్యాలయాలు, ఓదెల మోడల్ స్కూలు, గవర్నమెంట్ జూనియర్ కళాశాల, ఓదెల డబల్ బెడ్ రూమ్ కాంప్లెక్స్, ఓదెల మండల గ్రామాలలో గల వివిధ బహిరంగ ప్రదేశాలలో పరిసర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించరాదు, సేవించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు.

# ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల పొట్టగొడుతున్న డైట్ కాంట్రాక్టర్ లైసెన్స్‌ను రద్దు చేయాలి



**ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్**

**సిపిఎంపోరుబాట సందర్భంగా ఆసుపత్రిలో సమస్యలపై సర్వే నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని ఆసుపత్రి ముందు ధర్నా**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** గురువారం రోజున సిపిఎం పోరు బాటలో భాగంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అనేక సమస్యలు ఉన్నట్లు అక్కడ పేషెంట్లు సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా రోగులకు పెట్టే భోజనంలో డైట్ కాంట్రాక్టర్ అవినీతికి పాల్పడుతున్నట్లు పేషెంట్లకు మెనూ ప్రకారం అందించవలసిన కోడిగుడ్లు అరటి పండ్లు పాలు ఇతర పదార్థాలు అందించడం లేదని అదేవిధంగా నాసిరకం వంటలు నామమాత్రంగా వడ్డిస్తున్నారని అనేకమంది పేషెంట్లు తమ బాధను బృందం దృష్టికి తీసుకువచ్చారు. సర్వే నిర్వహిస్తున్న సమయంలోనే సుమారు 1:30 నిమిషాలకు వచ్చిన భోజనంలో అర డజను అరటి పండ్లు అర డజను ఉడకబెట్టిన కోడిగుడ్లతో కాంట్రాక్టర్ కు సంబంధించిన వ్యక్తి ఆసుపత్రికి తీసుకొని రావడం జరిగింది. దీన్ని సిపిఎం బృందం విచారించగా దాదాపు ఆసుపత్రిలో 30 నుండి 35 మంది



పేషెంట్లు ఉండగా అరటి పండ్లు కోడిగుడ్లు వారికి సరిపడా లేవని నిలదీయగా మా కాంట్రాక్టర్ చెప్పిన విధంగా నేను తీసుకు వచ్చాను అని కేవలం ఆపరేషన్ పేషెంట్లకు ఇస్తామని అతను నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఆస్పత్రిలో రోగుల మంచాల వద్ద చాలా చోట్ల ఫ్యాన్లు తిరగడం లేదని ఆసుపత్రికి సంబంధించిన ఎలక్ట్రీషన్ స్థానికంగా లేకపోవడం వలన ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు పేషెంట్లు వాపోయారు. సీజనల్ వ్యాధులతో ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పటికే మంచాలు నిండిపోయాయని ఆస్పత్రిలోని రోగులకు తగ్గట్టుగా సానిటేషన్ నిర్వహించలేకపోతున్నారని ఉన్నటువంటి సిబ్బందికి అదనపు భారం పడుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఆలేరు ఆసుపత్రికీ దగ్గరలో జాతీయ రహదారి ఉండడం వలన అనేక ప్రమాదాలు జరిగిన పేషెంట్లు ఈ ఆసుపత్రి వచ్చినప్పటికీ ఈ ఆసుపత్రి స్థాయి అత్యవసర చికిత్సలు అందించే పరిస్థితులు లేదని ఆలేరు ప్రభుత్వాసుపత్రిలో ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని పూర్తిస్థాయి ఐసీయూ సెంటర్ ను ప్రారంభించడం వలన ఈ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గుండె సంబంధిత రోగులకు అత్యవసర సేవలు అందించడం కోసం వసతులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటినీ భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు ఆలేరు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లుగా ఆలేరు ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సర్వే నిర్వహించిన అన్ని సమస్యలపై ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆస్పత్రి ముందు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన మెమోరాండం ఆసుపత్రి సూపరెండెంట్ సెలవులో ఉండడం వల్ల ఆసుపత్రి సిబ్బందికి ఇచ్చారు. సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కి దృష్టికి అదేవిధంగా డిసిహెచ్ఎస్ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్, తాళ్లపల్లి గణేష్, బొప్పిడి యాదగిరి, ఘనగాని మల్లేష్, చెన్న రాజేష్, ఎండి ఖలీల్, యాసారపు ప్రసాద్, బర్ల సిద్ధులు, మొరిగాడి లక్ష్మణ్, ఎండి మతిన్, ఎండి అఖిల్, ఎండి యూసుఫ్, జానీ, తదితరులు పాల్గొన్నారు

# యూరియాను అందించడంలో కేంద్రం ప్రభుత్వం విఫలం

**సరియైన సమయంలో కేంద్రంపై వత్తిడి తేవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం**

**యూరియాను ఎవరు ఇస్తే వారికే ఉపరాష్ట్రతి ఎన్నికకు మద్దతు అనడం బీ ఆర్ ఎస్ పరోక్షంగా ఎన్ డీ యే అభ్యర్థికి మద్దతు తెలపడమే**

**అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 21:** ప్రస్తుత వర్షాకాల వరి,ఇతర పంటలకు సకాలంలో యూరియా ను అందించడంలో బీ జే పీ కేంద్ర మోడీ ప్రభుత్వం విఫలం అయిందని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు.గురువారం నాడు ఆలేరులో పాత్రికేయులకు పత్రిక ప్రకటనను విడుదల చేసారు.ఈ సందర్భంగా బేజాడి కుమార్ లు మాట్లాడుతూ, బీ జే పీ మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని,రైతాంగాన్ని మొదటి నుంచి ఇబ్బందులకు గురి చేయడం అనేది అలవాటుగా,ఒక విధానంగా ఎంచుకున్నదని, ప్రస్తుత వ్యవసాయ సీజన్ లో ఇప్పటివరకు రైతులకు కావల్సిన యూరియాను అందించకపోవడమే అందుకు నిదర్శనమని అన్నారు.2019- 20 కరోన కల్లోల కాలంలో మోడీ అనుసరించిన వైఖరి మూలంగా ప్రజలు,రైతులు అల్లాడుతుంటే గుట్టుచప్పుడు కాకుండా రైతుల క్షేమం పేరుతో మూడు రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ వ్యవసాయ రంగాన్ని బడా కార్పోరేట్ సంస్థల అధీనంలోకి తేవడానికి,దేశ వ్యవసాయ రంగాన్ని ముంచడానికి పూనుకుంటే, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ముక్త కంఠంతో రైతాంగం మోడీ ప్రభుత్వానికి ఎదురు తిరిగిందని విధిలేని పరిస్థితిలో మోడీ ఆ చట్టాలను రద్దు చేయకతప్పలేదని అన్నారు.అలాంటి బీ జే పీ నేడు రైతాంగానికి యూరియా ను ఎందుకు అందివ్వడంలేదని, రైతులు మూకుమ్మడిగా ఉద్యమిస్తేనే యూరియా రైతులకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియాను రాష్ట్రానికి సకాలంలో అందించే విషయంలో కేంద్రంపై తగిన విధంగా వత్తిడి చేయలేక పోయిందని విమర్శించారు.బీ ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యూరియా ఎవరు అందిస్తారో వారికే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తామని చెప్పడం వారి రాజకీయ దివాలకోరు తనానికి నిదర్శనమని అన్నారు. యూరియా ఇవ్వాల్సింది కేంద్రం ప్రభుత్వం కనుక బీ జే పీ(ఎన్ డీ యే)నిలబెట్టిన అభ్యర్థికి మా మద్దతు అని పరోక్షంగా ప్రకటించారని విమర్శించారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్... అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 21:** గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.అనిల్ కుమార్,సంబంధిత అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పక్కా ప్రణాళిక రూట్ మ్యాప్ ద్వారా,గణేష్ మండపాల ఏర్పాటు విగ్రహాల ఎత్తు, తదితర అంశాలు, పరిశీలించాలని, శాంతి కమిటీలు,ఉత్సవ నిర్వహణ కమిటీ లతో ముందస్తు సమావేశాలు నిర్వహించి శాంతియుత వాతావరణంలో నవరాత్రులు జరుపుకునేలా కృషి చేయుటకు వారికి సూచించాలన్నారు, మండపాల ఏర్పాటులో విద్యుత్ సరఫరా, అగ్ని ప్రమాదాలు జరగకుండా, చర్యలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా సంబంధిత నిమజ్జనం జరిగే చెరువుల వద్ద గజఈతగాళ్లను (స్విమర్స్ ) సిద్ధం చేయాలని, ప్రస్తుత వర్షాకాల నేపథ్యంలో చెరువులు అధిక స్థాయి నీటితో ఉన్నాయని చిన్న పిల్లలు ఈతరానివారు అటువైపు వెళ్ళకుండా



చర్యలు తీసుకోవాలని, నిమజ్జనం వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ప్రభుత్వ సూచించిన ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, మెడికల్ అండ్ హెల్త్, విద్యుత్, మత్స్యశాఖ, అగ్నిమాపక, రవాణా, ఫుడ్ సేఫ్టీ, ఎక్సైజ్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, రెవెన్యూ తదితర అన్ని విభాగాల వారీగా వారికి కేటాయించిన విధంగా పకడ్బందీ గా విధులు నిర్వహించి గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు, మహబూబాబాద్,తొర్రూర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్,మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, సంబంధిత విభాగాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, కలెక్టరేట్ సూపర్డెంట్ రాఘవరెడ్డి, పాల్గొన్నారు.

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు ప్రత్యామ్నాయ పంటల సాగు

**ఒక ఎకరానికి లక్షన్నర కు పైగా ఆదాయం - నెలనెలా స్థిరమైన ఆదాయం - ఆయిల్ పామ్ తోనే సాధ్యం..**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 21:** గురువారం ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న నెల్లికుదురు మండలం, ఆలేరు గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామానికి చెందిన రూపిరెడ్డి గోపాలరెడ్డి యొక్క వ్యవసాయ క్షేత్రాన్ని అధికారులతో పరిశీలించారు. రూపిరెడ్డి గోపాలరెడ్డి సాంప్రదాయ పంటలకు భిన్నంగా తనుకున్న మొత్తం ఆరు ఎకరాలు వ్యవసాయ భూమి లో 6 ఎకరాల విస్తీర్ణంలో పామ్ ఆయిల్ పంట సాగు చేసి రికార్డ్ స్థాయిలో మూడున్నర సంవత్సరాల్లోనే ఒక ఎకరానికి 10 (పది) టన్నులు చొప్పున మొత్తం 60( అరవై ) టన్నులు దిగుబడి సాధించి, జిల్లా లో ఆదర్శం గా నిలిచి, ఆయిల్ పామ్ సాగు తో స్థిరమైన ఆదాయము పొందుతూ, సాఫ్ట్వేర్ ఉద్యోగి జీతం వలె ఆదాయం పొందుతున్నారన్నారని తెలిపారు. ఎకరానికి లక్షన్నర ఆదాయం గడిస్తున్నారని అన్నారు. బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని ఆయన రైతులకు సూచించారు.ఈ సందర్భనలో తహసిల్దార్ సిహెచ్. నరేష్, మండల వ్యవసాయ అధికారి యాష్మిన్, క్షేత్రస్థాయి అధికారులు పి .నర్మద, ఏ.రాజ్ కుమార్, విజయపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# కృతి శెట్టికి కోలీవుడ్ కలిసొచ్చేనా?

తెలుగు తెరపై అందమైన కథానాయికలుగా చాలామంది సందడి చేశారు. అయితే టీనేజ్ లోనే తెరపైకి వచ్చి .. మొదటిలో సినిమాతోనే ఒక ఊపు ఊపేసిన హీరోయిన్స్ చాలా తక్కువనే చెప్పాలి. అలాంటి అతికొద్ది మంది హీరోయిన్స్ లో కృతి శెట్టి ఒకరనే విషయాన్ని ఒప్పుకోవాలి. 'ఉప్పెన' సినిమాతో పరిచయమైన ఈ బ్యూటీ, కుర్రకారు మనసులలో మరో హీరోయిన్ లేకుండా చెరిపేసింది. ఈ మధ్య కాలంలో ఇంతటి అందమైన అమ్మాయి తారసపడలేదనే అంతా అనుకున్నారు. 'ఉప్పెన' సినిమా చూసిన టీనేజ్ కుర్రాళ్లంతా కృతి శెట్టి అభిమానుల జాబితాలో చేరిపోయారు. ఆమె ఫాలోయింగ్ ఒక రేంజ్ లో పెరిగిపోయింది. అందుకు తగినట్టుగానే మొదటి మూడు సినిమాలతోనే హ్యాట్రిక్ హిట్ కొట్టింది. అయితే ఆ తరువాతనే పరాజయాల పరంపర మొదలైంది. పెద్ద బ్యానర్లు .. క్రేజ్ ఉన్న హీరోలు .. అంతో ఇంతో కంటెంట్ ఉన్న సినిమాలు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. సక్సెస్ లేని చోట అవకాశాలు అడుగుపెట్టబోమనడం సహజమే కదా. తెలుగులో అవకాశాల కోసం ఎదురుచూస్తూ కూర్చోకుండా ఆమె కోలీవుడ్ కి తన మకాం మార్చింది. అక్కడ ప్రయత్నాలు ఫలించాయి. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు తమిళ సినిమాలు ఉన్నాయి. కార్తీ .. రవి మోహన్ .. ప్రదీప్ రంగనాథ్ సరసన ఆమె మెరవనుంది. ఈ మూడు సినిమాలు భారీ బడ్జెట్ తో కూడినవే కావడం విశేషం. ప్రదీప్ రంగనాథ్ జోడీగా చేసిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' వచ్చేనెల 18న విడుదల కానుంది. ఈ మూడు సినిమాలలో ఏ రెండు హిట్ కొట్టినా కృతి మరింత స్పీడ్ అందుకునే ఛాన్స్ ఉంటుంది.



# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది

%ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు.క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

# తన ఫిట్‌నెస్ సీక్రెట్ చెప్పిన అక్షయ్ కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన ఫిట్‌నెస్‌కు ఎంత ప్రాధాన్యతనిస్తారో అందరికీ తెలిసిందే. తాజాగా ఆయన తన ఆరోగ్య రహస్యాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఆరోగ్యంగా ఉండటానికి తాను పాటించే ఒక ముఖ్యమైన నియమం సాయంత్రం 6:30 గంటలకల్లా రాత్రి భోజనం పూర్తి చేయడమని ఆయన వెల్లడించారు. ఇటీవల ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ ఆసక్తికర విషయాలను తెలిపారు.రాత్రి త్వరగా భోజనం చేయడం ఎందుకు ముఖ్యమో అక్షయ్ కుమార్ వివరించారు. "మనం రాత్రి నిద్రపోతున్నప్పుడు కళ్లు, కాళ్లు, చేతులతో పాటు శరీరంలోని అన్ని భాగాలు విశ్రాంతి తీసుకుంటాయి. కానీ, మనం ఆలస్యంగా భోజనం చేయడం వల్ల కడుపు మాత్రం రాత్రంతా పనిచేస్తూనే ఉంటుంది" అని ఆయన అన్నారు. "మనం ఉదయం లేచేసరికి కడుపు విశ్రాంతి తీసుకునే సమయం వస్తుంది. కానీ మనం అల్పాహారం తినడంతో దానికి మళ్లీ పని మొదలవుతుంది. చాలా రోగాలకు మూలం కడుపేనన్న విషయం మనందరికీ తెలుసు" అని ఆయన పేర్కొన్నారు.రాత్రి 6:30 గంటలకు భోజనం చేయడం వల్ల, మనం నిద్రపోయే సమయానికి అంటే 9:30 లేదా 10 గంటలకల్లా ఆహారం పూర్తిగా జీర్ణమై కడుపు కూడా విశ్రాంతి తీసుకోవడానికి సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇదే తన ఆరోగ్య రహస్యమని, ఇలా చేయడం వల్ల రోగాలు దరిచేరవని సూచించారు. అంతేకాకుండా, తాను ప్రతి సోమవారం ఉపవాసం ఉంటానని అక్షయ్ కుమార్ మరో ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. "ఆదివారం రాత్రి భోజనం చేశాక, సోమవారం రోజంతా ఉపవాసం ఉండి మంగళవారం ఉదయం భోజనం చేస్తాను" అని ఆయన తెలిపారు.

# 'విశ్వంభర' గ్లింప్స్..

మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రెస్టీజియస్ మూవీ విశ్వంభర. చిరంజీవి లీడ్ రోల్ పోషిస్తుండగా.. బింబిసార ఫేమ్ వశిష్ట మల్లిడి సోషియో ఫాంటసీ అడ్వెంచర్ కథతో తెరకెక్కిస్తున్నారు. చిరంజీవి సరసన సౌత్ సినీ ఇండస్ట్రీ క్వీన్ త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. ఆషిక రంగనాథ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ విలన్ రోల్ లో నటిస్తుండగా.. సురభి, ఇషా చావ్లా, రమ్య పసుపులేటి తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు పోషిస్తున్నారు. బీ టౌన్ బ్యూటీ మౌనీ రాయ్ స్పెషల్ సాంగ్ తో సందడి చేయనుండగా.. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న విశ్వంభర షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అయితే ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఆ మూవీ.. ఇప్పుడు వచ్చే ఏడాది సమ్మర్ కు విడుదల కానుంది. ఆ విషయాన్ని చిరంజీవి స్వయంగా అనౌన్స్ చేశారు. ఇప్పుడు ఆయన బర్త్ డే (ఆగస్టు 22) సందర్భంగా గ్లింప్స్ ను గురువారం సాయంత్రం రిలీజ్ చేశారు మేకర్స్. ప్రస్తుతం సోషల్ మీడియాలో గ్లింప్స్ ఫుల్ వైరల్ అవుతోంది. సినీ ప్రియులను తెగ మెప్పిస్తోంది. సినిమాపై అంచనాలు పెంచుతోంది. వీఎఫ్ ఎక్స్ కు అధిక ప్రాధాన్యమిస్తూ మూవీ తెరకెక్కినట్లు గ్లింప్స్ బట్టి అర్థమవుతోంది. అయితే ఈ విశ్వంభరలో అసలేం జరిగిందో ఈ రోజైనా చెప్తావా? అంటూ ఓ పిల్లాడి మాటలతో గ్లింప్స్ ప్రారంభమైంది. ఆ తర్వాత ఒక్కడి స్వార్థం యుద్ధంగా మారి అంతులేని భయాన్నిచ్చింది. అంతకుమించిన మరణశాసనాన్ని రాసింది. కొన ఊపిరితో బతుకున్న ఓ సమూహం తాలూకు నమ్మకం.. అలసిపోని ఆశయానికి ఊపిరి పోసేవాడు ఒకడొస్తాడని.. అంటూ మెగాస్టార్ ను పరిచయం చేశారు. ఆ తర్వాత పిల్లాడు ఎవరినీ అడగ్గా.. చిరును రివీల్ చేశారు. అయితే గ్లింప్స్ లో డైలాగ్ హైలెట్ గా నిలిచింది.




# సినీ కార్మికుల సమ్మెకు శుభం కార్డు... వేతనాల పెంపునకు నిర్మాతల అంగీకారం



గత 18 రోజులుగా తెలుగు సినీ పరిశ్రమను స్తంభింపజేసిన కార్మికుల సమ్మెకు తెరపడింది. కార్మికుల వేతనాలను 22.5 శాతం పెంచేందుకు నిర్మాతలు అంగీకరించడంతో ఈ ప్రతిష్టంభన వీడింది. తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సఫలం కావడంతో, శుక్రవారం నుంచి సినిమా షూటింగులు తిరిగి ప్రారంభం కానున్నాయి.

వేతనాల పెంపు కోసం సినీ కార్మికులు సమ్మెకు దిగడంతో టాలీవుడ్‌లో చిత్రీకరణలన్నీ నిలిచిపోయాయి. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి చేసిన సూచన మేరకు ఫిల్మ్ ఛాంబర్, ఎఫ్‌డీసీ, కార్మిక శాఖ రంగంలోకి దిగాయి. నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరిగిన త్రైపాక్షిక చర్చలు ఫలించాయి. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, ఇరు పక్షాలు ఒకరి సమస్యలను ఒకరు అర్థం చేసుకున్నాయని, సమస్య పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఒప్పందం వివరాలను కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ వెల్లడించారు. కార్మికులు 30 శాతం వేతన పెంపు డిమాండ్ చేయగా, సుదీర్ఘ చర్చల తర్వాత 22.5 శాతం పెంపునకు ఇరువర్గాలు అంగీకరించాయని ఆయన వివరించారు. ఈ పెంపు మూడేళ్లలో దశలవారీగా అమలు కానుంది. రూ.2 వేల లోపు వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 15 శాతం, రెండో ఏడాది 2.5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున పెంపు ఉంటుంది. అదేవిధంగా, రూ.2 వేల నుంచి రూ.5 వేల మధ్య వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 7.5 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున వేతనాలు పెరగనున్నాయి.

ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని, శుక్రవారం నుంచి కార్మికులందరూ విధులకు హాజరవుతారని ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు ప్రకటించారు. పరిశ్రమ అభివృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని, ముఖ్యమంత్రికి వారు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. తాజా ఒప్పందంతో టాలీవుడ్‌లో మళ్లీ సినిమా చిత్రీకరణలు ఊపందుకోనున్నాయి